# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం
3 ఏప్రిల్ 2026


## స్నేహ సొసైటీలో ప్రపంచ ఆటిజం దినోత్సవంపై అవగాహన

### ఆటిజం వ్యాధిపై పీడియాట్రిక్ వైద్యుల సలహాలు, సూచనలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం):**

జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, ఇందూర్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ నిజామాబాద్ వైద్యులు ,డాక్టర్ సత్య కుమార్ స్వామి, డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ దీపక్ రాథోడ్ లు పీడియాట్రిషియన్స్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, డాక్టర్ రాజేందర్ సూరినీడు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజం వ్యాధిని 1980 సంవత్సరంలో గుర్తించడం జరిగిందని తెలిపారు. అనంతరం 2022లో 50 మంది ఆటిజం బారిన పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఆటిజం అనేది మానసిక వ్యాధి కాదని తెలిపారు.. ఈ ఆటిజం అనేది 15 నుండి 18 నెలల వ్యవధిలో గుర్తించినట్లయితే పిల్లల నడవడికను గుర్తించి వైద్యుల సలహాలు సూచనల మేరకు పిల్లలతో కలిసిపోవడం ద్వారా ఈ ఆటిజం ను అధిగమించవచ్చన్నారు.. ఆటిజంను గుర్తించడానికి పలు లక్షణాలను తెలియపరిచారు. ఈ ఆటిజంకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రిలో మాత్రమే



ప్రస్తుతం ఇవ్వడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అనంతరం ప్రతి 50 మంది చిన్నారుల్లో ఒకరు ఈ ఆటిజం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ ఆటిజం సంబంధించి పూర్తిస్థాయిలో జీవితాంతం ఉండదని సరైన సమయంలో సరైన విధంగా వైద్యుల సలహాలు సూచనల మేరకు నడుచుకున్నప్పుడు పిల్లలతో సఖ్యతగా ప్రేమగా వారు చేసే తప్పిదాన్ని వారికి స్పష్టంగా ప్రేమతో తెలియజేయడంతో వారిలో మార్పు తీసుకురావడం సులభతరమవుతుం దన్నారు.అయితే ఈ ఆటిజం అనేది జన్యుపరంగా గాని మనం చుట్టూ నివాసం ఉండే పరిసరాలను బట్టి కూడా రావచ్చన్నారు.. ముందుగా ఈ ఆటిజం బారిన పడిన పిల్లల లక్షణాలు ఒకరితో ఒకరు కలిసి ఉండకపోవడం ఒంటరిగా ఉండడం అలాగే మౌనంగా ఉండడం ఇలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. అయితే ఈ ఆటిజం తల్లి యొక్క మానసిక ఆరోగ్యం, తీసుకునే ఆహారం, తల్లి శారీరక ఆరోగ్యము చెడు అలవాట్లు పొగ త్రాగడం ఆల్కహాల్ తీసుకోవడం, షుగర్ వ్యాధి గ్రస్తుల సంక్రమించే ఆస్కారం ఉంటుందన్నారు.. అలాగే ప్రకృతి సంబంధించి ఫోను తనలో తాము మాట్లాడుకోవడం ఆడిన ఆటలు పదేపదే ఆడడం ఇతర పిల్లలతో కలవకపోవడం తనలోకంలో తానే ఉండిపోవడం, మానసిక ఎదుగుదల లేకపోవడం, ఎదిరించి మాట్లాడడం కొత్త మనుషులతో కాంటాక్ట్ లో ఉండకపోవడం ఇలా రక రకాల లక్షణాలు ఉంటాయి.. ఈ లక్షణాలు తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు.. అలాగే హైపర్ టెన్షన్ ఉన్న పిల్లల్లో ఎక్కువగా షుగర్ కు సంబంధించి చాక్లెట్లు తినిపించడం వల్ల హైపర్ యాక్టివ్ అనేది పెరిగే ఆస్కారం ఉంటుందన్నారు.. వీలైనంతవరకు హైపర్ ఆక్టివ్ ఉన్న పిల్లలు చక్కెర ఎక్కువగా ఉన్న తినుబండారాలను పెట్టకూడదని సూచించారు.. ఆటిజం, మానసిక దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్ధతిలో నేర్పించడం జరుగుతుందని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి సిద్దయ్య తెలిపారు.. విద్యార్థిని విద్యార్థులకు వారి ఆరోగ్య స్థితిగతులు, వారి ఆరోగ్య స్థితిగతులను వారు అనుకరించే పద్ధతిని గమనిస్తూ వారికి ఏ విధంగా చెబితే వారిలో మార్పు తీసుకురావచ్చు అనేది గుర్తించి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.. అలాగే వారికి ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేందుకు అందరూ ఒకే చోట ఉంచడం, వారిలో మరింత ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించే దిశగా చదువుతో పాటు విద్య, యోగా ఆటలు ఆడించడం పాటలు నృత్యాలు లాంటివి చేయించడం జరుగుతుందన్నారు... ఇలా వారికి చేయించడం ద్వారా వారిలో చదువుతోపాటు వారిలో దాగివున్న కలలు బయటకు తీసుకురావడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు రమణ రెడ్డి, దాతలు ముప్పాళ్ళ సత్య నారాయణ కమలాపూర్ , మేడం రామ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి స్నేహ సొసైటీ సిబ్బంది మానసిక దివ్యాంగులు, అంద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికే, ప్రజాప్రాలన- ప్రగతి ప్రణాళిక

### ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి

### 99వ ప్రణాళికతో గ్రామీణ పట్టణాల అభివృద్ధి వేగవంతం: శాసనసభ్యులు కాలే యాదయ్య

**చేవెళ్ల ఫిబ్రవరి 02 (నినాదం):-**

ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే, 99వ రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రగతి – ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమంలో భాగంగా జరిగిన మున్సిపల్ వార్డుల సభలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి ప్రత్యేక అధికారిని పద్మావతి, స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంతో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రజా పాలన– ప్రణాళిక అని అన్నారు. 99 రోజుల ప్రణాళికతో,గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా మారుతున్నాయన్నారు..ప్రజా సమస్యలను గడప గడపకు తిరిగి నేరుగా తెలుసుకునే, పరిష్కరించి దిశగా, ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలను అందించి ప్రజాపాలిని దేంగా, ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడమే




ప్రభుత్వ లక్ష్యంగా, ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల కరెంట్, పింఛన్లు, రేషన్ కార్డులు తదితర పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, రెండో విడతలో 3500 మంది లబిదారులకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, కమిషనర్ వెంకటేశం మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్ కౌన్సిలర్ బండారు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కళ్యాణి, మనీషా,ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ ప్రజలు,పాల్గొన్నారు..



## కాంగ్రెస్ అందించే ప్రతి సంక్షేమం ప్రతి కుటుంబానికి ఒక వరం

**మధిర, ఏప్రిల్ 2 (నినాదం):**

ప్రజలకు ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేనని సంక్షేమ పథకాలు మన దేశంలో మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆమోదం కోసం నిర్వహిస్తున్న వార్డు సభ గురువారం మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధి ఇల్లెందులపాడు లో జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు సూపర్వైజర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జరిగిన సభలో మాట్లాడారు. పదేళ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు అందించిందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత పాలకులు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, సన్న బియ్యం, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత కరెంట్, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, తదితర సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆమె అన్నారు. ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాష్ట్రానికి సాధ్యం కాని రీతిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనే మహత్ర పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో అంకురార్పణ చేసిందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న ప్రారంభమవుతుందని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకం వర్తిస్తుందని అన్నారు. కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరంగా మారుతుందని, ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెంచిందని చైర్మన్ సుజాత అన్నారు. అనంతరం వార్డు సభలో ప్రభుత్వ పథకాల జాబితాలు అధికారులు చదివి ప్రజలకు వినిపించారు. పేర్లు లేని వారు కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట.. లారీ పట్టివేత

**కోదాడ,ఏప్రిల్ 2(నినాదం):**

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి గ్రామ శివారులో మున్నేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తుండగా కోదాడ రూరల్ పోలీసులు రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లారీని స్వాధీనం చేసుకుని, డ్రైవర్ ముదుపు ఉపేందర్ రెడ్డి (38), క్లీనర్ బండి రవీందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై డ్రైవర్, క్లీనర్‌తో పాటు లారీ యజమాని పై కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ ఎస్సై సీహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా వెనుక ఉన్న ఇతరుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం)**

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గోపాల్ పేట మండలం పోలికే పహడ్ గ్రామానికి చెందిన రైతు నడింపల్లి నరసింహారెడ్డి కి చెందిన పాడి గేదె మేతకు వెళుతుండగా ప్రమాదానికి గురైంది. గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైరు పాడి గేదెకు తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో రైతు కన్నీరు పెట్టుకున్నాడు. పాడి గేదె విలువ దాదాపు రూ.లక్ష వరకు ఉంటుందని రైతు నడింపల్లి నరసింహారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. సంఘటనా స్థలానికి గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య వెళ్లి పరిశీలించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు



## యేసు జీవితం మనకు ఆశను కల్పించింది

### ఆయన మరణం మనకు మోక్షానిచ్చింది... ప్రేమ, త్యాగాన్ని స్మరిస్తుంది గుడ్ ఫ్రైడే



**మణుగూరు ఏప్రిల్ 2 (నినాదం):**

చెడు నుంచి మంచిని ప్రసాదించేది గుడ్ ఫ్రైడే. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీస్తు విశ్వాసులు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునేదే గుడ్ ఫ్రైడే. యేసు త్యాగాన్ని అపారమైన ప్రేమను స్మరించుకునే పవిత్ర దినం. మన పాప విమోచన కోసం సిలువపై ఆయన చిందించిన రక్తానికి, పలికిన చివరి మాటలకు గుర్తుగా బైబిల్ గ్రంథం నుండి గుడ్ ఫ్రైడే యావత్ ప్రపంచాన్ని కదిలించింది. ఇజ్రాయిల్ దేశంలో యూదా రాజులు చేస్తున్న రాక్షస పాలన, ధమనకాండ సమయంలో మనిషి రూపంలో దైవ సేవకుడు ఏసుప్రభు అక్కడ జన్మించడం జరిగింది. యూదా రాజులు చేస్తున్నా అరాచకాలను మనిషి రూపంలో ఉన్నయేసుప్రభు ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి సువార్తను బోధించాడు. ప్రజలు కష్టాలను బాధలను తీరుస్తూ వారి పట్ల దయా గుణంగా ఉంటూ ప్రజల మద్దతుని యేసు ప్రభువు పొందగలిగాడు. మరణించిన వారిని బ్రతికించడం, కుంటి వాళ్లను గుడ్డివాళ్లను స్వస్థపరచడం, లాంటి చర్యలను ప్రజలు ఇజ్రాయిల్ దేశంలో యేసు ప్రభువును విస్తృతంగా ఆకర్షించారు. ఇది నచ్చని రాజులు ఏసుప్రభు పై యుద్ధం ప్రకటించారు. ఏసుప్రభు గెస్తే ప్రాంతంలో ప్రార్థన చేసిన తర్వాత యేసును యూదా సైనికులు అరెస్టు చేశారు. పొంతీయస్ ఇలాతు అనే రాజు ముందుకి తీసుకువచ్చారు. విచారణ చేసి తప్పు లేనప్పటికిని శిక్షకు గురి చేయడం జరిగింది. యేసును అపహాస్యం చేసి కొరడాలతో కొట్టి, ఆయనను శిలువ వేయమని రాజు ఆదేశించారు. వెంటనే సైనికులు యేసును అపహాస్యం చేస్తూ కొరడాలతో కొట్టి గొలియాతుకొండకు తీసుకువెళ్లి ఆయనపై శిలువ మోపి ఇద్దరు దొంగలు మధ్య సిలువ వేశారు. అందుకే సిలువపై ఏసుక్రీస్తు చేసిన త్యాగం దేవుని అపారమైన ప్రేమకు నిదర్శనం. గుడ్ ఫ్రైడే మనకు నిరీక్షణను క్షమాగుణాన్ని దయా గుణాన్ని నేర్పుతుంది. ప్రభువైన ఏసుక్రీస్తు శిలువ మరణం ద్వారా మనకు పాపక్షమాపణ నిత్యజీవం లభించాయి. పాపులమైన మనకోసం ఆయన ప్రాణాన్ని అర్పించి నఆ త్యాగమూర్తిని నిత్యం స్తుతిద్దాం. అందుకే ఈరోజు నీగుడ్ ఫ్రైడే లేదా మంచి శుక్రవారం అని పిలవబడుతుంది. చెడు నుంచి



మంచిని సాధించిన ఏసుక్రీస్తు సిలువ వేయడం మరణాన్ని గుర్తుచేస్తుంది. కానీ ఆయన మరణం ఆయన చిందించిన రక్తం యావత్తు మానవాళిని పాపులను రక్షించింది. యావత్తు మానవత్వం యొక్క పాపాలను విమోచించడానికి తన ప్రాణాలను పణంగా పెట్టి, పాప విమోచన లేని మానవులను రక్షించిన గొప్ప దేవుడు యేసు క్రీస్తు. ఏసుక్రీస్తు మానవుల కోసం చేసిన త్యాగం దయా ప్రేమ ఆయన చూపిన మార్గం నడవడం నిజమైన ఆధ్యాత్మికత సిద్ధిస్తుంది. మరణాన్ని జయించి నిత్యజీవాన్ని ప్రసాదించిన ప్రభువుకు నిత్యం స్తుతిద్దాం. గుడ్ ఫ్రైడే రోజున మన అందరి హృదయాల్లో ప్రశాంతత కలగాలి, సిలువ త్యాగం క్షమాగుణాన్ని నేర్పుతుంది. శత్రువులను ప్రేమించడం క్షమించడం యేసు నేర్పిన గొప్ప అద్భుత పాఠం. యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు....... ఏసు క్షమాగుణంతో తండ్రి వీరు ఏం చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించమని చెప్పాను. అందుకు ఆయన వానితో నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉండి నిశ్చయముగా నీతో చెప్పెను. యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడను దగ్గర నిల్చుని ఉండి చూసి అమ్మ ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. ఏలి,లామా సబ్కాంతిని అని బిగ్గర్ గా కేక కేక వేసెను. ఆ మాటకు నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివని అర్థము. అటు తరువాత సమస్తమును అప్పటి సమాప్తమైనదనీ యేసు ఎవరి లేఖనము నెరవేరునట్లను నేను దప్పికొనుచున్నాను. ఏసు ఆ చిరాకు పుచ్చుకొని సమస్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను. అప్పుడు ఏసు గొప్ప శబ్దంతో కేక వేసి తండ్రి నీ చేతికి ఆత్మను అప్పగించు కొనుచున్నాననెను. ఆయన ఈ లాగు చెప్పిన ప్రాణం విడిచెను. దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరుచుచున్నాడు ఏలయనగా మనం ఇంకనూ పాపులమై ఉండగానే క్రీస్తు మన కోసం చనిపోయాను. అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించుటకు ఈ లోకము ఎంతో ప్రేమించెను. సిలోపు ఏసుక్రీస్తు చేసిన త్యాగం, దేవుని అపారమైన ప్రేమకు నిదర్శనం గుడ్ ఫ్రైడే మనకు నిరీక్షణ క్షమాగుణాన్ని నేర్పుతుంది. గుడ్ ఫ్రైడే అనేది చెడు నుంచి మంచి నేర్పేదే సిలువ మార్గం నిత్యజీవం.

## స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు లక్ష రూపాయల విరాళం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం) :**

మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు ముప్పాల సత్య నారాయణ తన వంతు బాధ్యతగా చిన్నారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నానని ఆయన తెలిపారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలకు ముప్పాల సత్యనారాయణ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని దివ్యాంగుల సంక్షేమం కోసం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతి కృషి చేస్తున్న స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు తమంతు బాధ్యతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని, 20 క్వింటాళ్ల ధాన్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



దివ్యాంగుల సంక్షేమ అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తున్న స్నేహ సొసైటీకి సమాజంలో తమ వంతు బాధ్యతగా అందించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఎంతోమంది చిన్నారులు స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న విషయాన్ని చాలా సంవత్సరాలుగా గుర్తిస్తూ వారి అభ్యున్నతి కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు.. దివ్యాంగుల సంక్షేమం కోసం ఆర్థిక సహాయాన్ని అందజేసిన సత్యనారాయణ రెడ్డిని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి కార్యదర్శి ఎస్ సిద్దయ్య మరియు సిబ్బంది అభినందించారు. అనంతరం శాలువా జ్ఞాపకితో ఘనంగా సన్మానించారు.

## ఆటో బోల్తా వ్యక్తి మృతి

**జమ్మికుంట, ఏప్రిల్ 2 (నినాదం) :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పెద్దంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆటో బోల్తాపడటంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలుకుంట్ల శ్రీనివాస్(38) అనే వ్యక్తి తన ఆటోలో కూలీలను తీసుకొని ఇల్లందకుంట లో దింపాడు. తిరిగి స్వగ్రామం పోతిరెడ్డిపల్లి కి వెళుతుండగా పెద్దంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆటో అదుపు తప్పడంతో బోల్తా పడి తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పీరం చెరువులో తీవ్రమైన నీటి ఎద్దడి

### జీఎం సాయి విజయలక్ష్మికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2( నినాదం):**

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ అధ్యక్షుడు నాగరాజు, గురువారం జలమండలి జనరల్ మేనేజర్ సాయి విజయలక్ష్మి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పీరం చెరువు వంటి ప్రాంతాల్లో గత పది రోజులుగా నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, పది రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయానికి నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాత గ్రామాలు, వీకర్ సెక్షన్ కాలనీల్లో కనీసం బోర్లు కూడా లేకపోవడంతో పరిస్థితి దారుణంగా మారిందని వివరించారు.నీటి సమస్యను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల యజమానులు ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తున్నారని,



సామాన్య ప్రజలపై ఇది పెను భారంగా మారుతోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన జీఎం సాయి విజయలక్ష్మి , క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి నీటి సరఫరాను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకుని, ప్రజలకు న్యాయం చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వం నిర్వహించే గ్రామ సభల వలన ప్రజలకు ప్రయోజనం ఏమిటి?

**మధిర, ఏప్రిల్ 2 (నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల నిర్వహణ వలన ప్రజలకు ప్రయోజనం ఏమిటో చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామ సభల సందర్భంగా మండల కేంద్రమైన ఎర్రుపాలెం కామ్రేడ్ స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య భవనము నందు జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల లోనే పెన్షన్ పెంపుతో పాటు 57 సంవత్సరాల వయసు కలిగిన కొత్తవారికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించి రెండున్నరేళ్ల అవుతున్న ఒక్క లబ్ధిదారుడికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. భారీ ప్రకటనలతో ప్రచారం కోసం పెద్ద ఎత్తున గ్రామసభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం కేవలం మొక్కుబడిగానే గ్రామ సభలో మిగిలిపోతున్నాయని, గత గ్రామసభలలో ప్రజల నుండి తీసుకున్న ఫిర్యాదులు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకొని చేతులు దులుపు కోవటానికేనా చెప్పాలని ప్రశ్నించారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల వద్ద నుండి పదేపదే దరఖాస్తులు స్వీకరిస్తూ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామసభలలో సంక్షేమ పథకాలు, పెన్షన్లు, మంజూరు కొరకు ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, వారి ఆశలు నెరవేర్చాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనర్హుల పేరుతో రెండు లక్షల పైన పెన్షన్లు తొలగించారని, అర్హులకు మాత్రం నూతన పెన్షన్లు మంజూరు చేయడంలో తాత్సారం వహిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ గద్దెనెక్కిన 20 24 జనవరిలో ప్రజా పాలన పేరిట గ్రామసభలు నిర్వహించి కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించిందని, మరల గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరించి ప్రభుత్వం పబ్బం గడుపుకోవడానికేనా అని ఆవేదన చెందారు. ఎన్నికల మేని




ఫెస్టోలో 6 గ్యారంటీ ల అమలులో ఏ ఒక్కటి నెరవేర్చలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పింఛన్లు ఇస్తుందని భావించి ప్రజలు ఓట్లు వేస్తే ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. లక్షల మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని, అర్జీలను పరిశీలించిన అధికారులు అర్హులుగా తేల్చిన నేటికీ లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అధికారులతో బూటకపు సర్వేలు చేయించి బతుకుతెరువు కొరకు వలస వెళ్లి మూడు నెలలు పెన్షన్ తీసుకోకుండా ఉన్న వారివారి పెన్షన్లు రద్దు చేసిందని అన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ వ్యాలిడిటీ అయిపోయిందన్న షాక్ చూపించి పెన్షన్ నుంచి తొలగిస్తున్నారని, పునరుద్ధరణ చేసుకున్న అనంతరం కూడా పెన్షన్ ఇవ్వట్లేదని దివ్యాంగులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం బిక్ష కాదని వారి హక్కు అని, పదేపదే ఆధార్ కార్డులు, బ్యాంకు పాసు పుస్తకాలు తీసుకుంటున్నారే తప్ప పింఛన్ మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా గా తిరిగి వేసారి పోతున్నారని వాపోయారు. ఈ గ్రామసభల ద్వారా లబ్ధిదారుల నుండి తీసుకుంటున్న దరఖాస్తులకు మోక్షం కల్పించాలని, అర్హులైన ప్రతివారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, పెన్షన్ దారులకు నగదు పెంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దూదిగం బసవయ్య, నక్క పుల్లారావు, సాయి, గుమ్మడి యాలాద్రి, వెంకటేశ్వరరావు, సమీర్, శ్రీను, కాజా తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం, తెలంగాణ
03 ఏప్రిల్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# ప్రజాపాలన గ్రామసభల్లో హాట్ చర్చలు

### పథకాల అమలు, నిధుల కేటాయింపులపై ప్రశ్నలు

### కన్నరావుపేటలో నిరసన

**నల్లబెల్లి, ఏప్రిల్ 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద మండలంలోని రంగాపురం, నాగరాజుపల్లె, కన్నరావుపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలు చురుకైన చర్చలకు వేదికగా మారాయి. పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, అభివృద్ధి నిధుల కేటాయింపులపై ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు.

**రంగాపురంలో సమస్యల వెల్లువ**

రంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపసర్పంచ్ రామ్మూర్తి, వార్డు సభ్యులు, స్పెషల్ ఆఫీసర్ కేసు సుధాకర్, జిపిఓ శ్యామ్, పంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి పనులు మందగించడంపై, ప్రభుత్వ పథకాల అమలు లోపాలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులకు పథకాల ప్రయోజనాలు పూర్తిగా అందడం లేదని, పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

**నాగరాజుపల్లెలో లబ్ధిదారుల వివరాలు.**

నాగరాజుపల్లెగ్రామపంచాయతీలో సర్పంచ్ ఎరుకల లలిత రఘున ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఇరిగేషన్ ఏఈ పవిత్ర, పంచాయతీ





కార్యదర్శి విష్ణు, ఉపసర్పంచ్ శోభన, ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు లబ్ధిదారుల వివరాలను ప్రజలకు వెల్లడించారు. గ్రామంలో తలెత్తుతున్న సమస్యలను సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని పై అధికారులకు నివేదించి త్వరితగతినపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కన్నరావుపేటలో రాజకీయ రంగు.**

కన్నరావుపేట గ్రామంలో సర్పంచ్ పలనాటి మూర్తి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్లకార్డ్‌తో నిరసన తెలిపిన ఆయన, అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం అధికార పార్టీ సర్పంచులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. గతంలో అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**ప్రజాపాలనపై ఆశలు**

గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి చేరుతున్నాయని, ఇది సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే హామీలు అమలులోకి రావాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నందిగామలో ఘనంగా వివాహ వేడుక

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నల్లబెల్లి, ఏప్రిల్ 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో నందిగామ గ్రామంలో జరిగిన వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. గ్రామానికి చెందిన ఇస్లావత్ దేవి--శంకర్ నాయక్ దంపతుల కుమార్తె అంజలి, కృష్ణ ప్రకాష్‌ల వివాహ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. బంధుమిత్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివాహ బంధం అనేది జీవితంలో ఒక కీలక ఘట్టమని పేర్కొన్నారు. పరస్పర గౌరవం, అర్థం చేసుకోవడం, సహకారం ఉంటే దాంపత్య జీవితం సంతోషంగాకొనసాగుతుందని సూచించారు. వధూవరులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, మండల స్థాయి పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వివాహ వేడుకలో సాంప్రదాయ పద్ధతులు, ఆచారాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మొత్తానికి, నందిగామ గ్రామంలో ఈ వివాహ వేడుక ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## మృతుని కుటుంబానికి సర్పంచులు ఆర్థిక సహాయం



**గుండాల, ఏప్రిల్ 2 (నినాదం):** గుండాల మండలంలోని చెట్టుపల్లి గ్రామపంచాయతీ చెట్టుపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందిన వాంకుడోత్ వంశి కుటుంబానికి చెట్టుపల్లి, శంబునిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సర్పంచులు ఈసం సుమలత, ఢిల్లీ వసంతరావులు గురువారం మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ రెండు గ్రామపంచాయతీలలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్థికంగా నిలబడి అండదండలు అందిస్తామని సర్పంచులతోపాటు సుమలత భర్త ఈసం రాజబాబు చెప్పారు. ఇప్పటికే ఈ పంచాయతీలలో చాలామంది పేదవారికి చేదోడు వాదోడుగా నిలిచి అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాట్ల బుచ్చయ్య, ఈసం వెంకన్న, తప్పెట్ల నాగేందర్, మాడే వీరస్వామి, ఢిల్లీ రాంబాబు, ఈసం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రీడింగ్ చాంపియన్స్‌లో మెరిసిన ధర్మారం మండలం

### విజేతలు ఆద్యంత్ ఆరాధ్యలను అభినందించిన మండల విద్యాధికారి



**ధర్మారం, ఏప్రిల్ 2 (నినాదం):** జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం లో ఈ రోజు నిర్వహించిన జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్స్ పోటీల్లో ధర్మారం మండలం నాలుగింటిలో రెండు చాంపియన్ షిప్ లను కైవసం చేసుకొని విజయకేతనం ఎగర వేసింది. జూనియర్ ఇంగ్లీష్, తెలుగు విభాగాల్లో జిల్లా స్థాయి నెంబర్ వన్ ఛాంపియన్స్ గా పత్తిపాక పాఠశాల విద్యార్థి ఎదుల్ల ఆధ్యంత్, బొమ్మారెడ్డిపల్లి విద్యార్థిని ఆరాధ్య విజయం సాధించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాధికారిణి గద్వాల శారద చేతులమీదుగా ఛాంపియన్ ట్రోఫి, సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధర్మారం మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి తెలుగు, ఇంగ్లీష్ లలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న,బొమ్మారెడ్డిపల్లి ఉపాధ్యాయుడు రఫీ,అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్,జిల్లా రిసోర్స్ పర్సన్లు, న్యాయ నిర్ణేతలు, వివిధ మండలాలనుండి వచ్చిన మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం):** దక్కన్ సామ్రాజ్యాన్ని స్థాపించిన తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు కొడితే ఏమి ఫలం.. ఊరుని కొడితే ఏమి ఫలం.. కొడితే గోల్కొండ కోటను కొట్టాలన్న వ్యక్తి పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ ఆకాంక్షలను 376 ఏళ్ల క్రితం ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పోరాట యోధుడు, స్ఫూర్తి ప్రదాత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చెప్పారు. 20 కోటలను జయించి, 30 ఏళ్లుగా పరిపాలించిన గొప్ప పోరాటయోధుడని గుర్తు చేశారు. ప్రజలను బానిసలుగా చేసి పీడిస్తున్న మొగల సామ్రాజ్యంపై దండయాత్ర చేసి తెలంగాణ ప్రజలకు ఆనాడే స్వేచ్ఛ వాయువులు పిలిచే విధంగా పోరు విత్తనాలు జల్లి గోల్కొండ కోటను ఏలిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అని చెప్పారు. వచ్చే ఆగస్టు 18న పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, సంగమేష్ గౌడ్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు రవి నాయుడు, తిలక్ లు సర్వాయి సర్దార్ పాపన్న పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు గౌడ్, నరేందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పురేందర్ గౌడ్, రవీందర్ గౌడ్, ఖాసీం గౌడ్, సత్యం గౌడ్, అశోక్ గౌడ్, శరత్ గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదుచేసిన బాధితుడు భాస్కర్



**వికారాబాద్, ఎప్రిల్ 2(నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన రాజమొల్ల భాస్కర్ గురువారం హైద్రాబాద్ ఇతర కేసు విషయంలో వచ్చిన ఎస్సీ కమిషన్ సభ్యుడు వద్దేపల్లి రామచంద్ర ను కలిసి తనపై జరిగిన దాడి విషయాన్ని వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తాను స్వగ్రామం పులుమామిడిలో ని కెనరా బ్యాంకు బ్రాంచ్ లో బిజినెస్ కరస్పండెంట్ గా విధులు నిర్వహిస్తున్నానని మార్చి 18 విధులకు హాజరై పనులు చేస్తుండగా గ్రామానికి చెందిన షబ్బీర్ మెరాజ్, ఆయన భార్య ఖాజాబీ, అంతి రెడ్డిగారి బుచ్చిరెడ్డి లు బ్యాంకు వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాల్సి ఉంది డబ్బులు ఇవ్వాలని అరుస్తూ బ్యాంకు లోపలనుండి బయటకు లాగుకుంటూ వచ్చి బూతులు తిడుతూ దాడిచేసి పరువు తీశారాని తెలిపారు. అంతే కాకుండా ఖాజాబీ కళ్ళల్లో కారం పొడి చల్లి ఇష్టారాజ్యాంగ దాడిచేశారని వివరించారు. ఈ విషయాన్ని అత్యవసరమైన 100 నంబర్ కు సమాచారం అందించానని తెలిపారు. అనంతరం స్థానిక నవాబుపేట పోలీస్ స్టేషన్ వెళ్ళి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు సరైన విధంగా స్పందించలేదని ఇచ్చిన ఫిర్యాదు ను పలుమార్లు మార్చి వ్రాయించారని కేసు నమోదులో తత్సరం చేశారని ఆయన ఆరోపించారు. పలుసార్లు తిప్పించుకుని నామమాత్రంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. దాడి చేసిన వారు ఉద్దేశపూర్వకంగా కళ్ళల్లో కారం పొడి చల్లి దాడి చేయడం వెనకాల కుట్ర ఉందని దళితుడనైనా ఆయనకు దాడి చేసిన వారి ద్వారా ప్రాణహాని ఉందని ఆయన ఫిర్యాదు లో పేర్కొన్నారు. నామ మాత్రము కేసు నమోదు చేయడమే కాకుండా కేసుపై రాజీ పొడాలని వత్తిడి కూడా తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో న్యాయం చేయాలని ఆయన కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.

## వడియారంలో ప్రజాపాలన కార్యక్రమం

### ప్రజాపాలనకు కలెక్టర్ ప్రతిమా సింగ్

### ప్రజలకు సూచనలు





**చేగుంట, ఏప్రిల్ 2 (నినాదం):** గురువారం చేగుంట మండల కేంద్రంలోని వడియరం గ్రామం లో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరు అయ్యారు. రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రసంగాన్ని సర్పంచ్ సాయి కుమార్ వినిపించారు. ఈ కార్యక్రమంలో , ప్రత్యేక అధికారిణి హేమ భార్గవి,, సర్పంచ్ సాయికుమార్,మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ బండారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి,ఇన్చార్జి ఎం.పీ.ఓ , విజయపాల్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మీ సేవా ఛార్జీలు పెంచడం సామాన్యులపై తీవ్ర భారం



**సిద్దిపేట ఏప్రిల్ 02(నినాదం):** మీ సేవ చార్జీలు పెంచడం ద్వారా ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకునే వారిపై అదనపు భారం పడుతుందని సిద్దిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలా రమేష్ గౌడ్, మోహిజ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. ఇప్పటివరకు నామమాత్రంగా ఉన్న మీసేవ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం ద్వారా పేదలపై అధిక భారం పడుతుందన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పేరుకు మాత్రమే ఉందని చేతల్లో మాత్రం దగా పాలన, దోపిడీ ప్రణాళిక అన్నట్టుగా పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఈ యొక్క హామీని కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు మాత్రం పెంచుకుంటూ పోతుందని ఎద్దేవా చేశారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్, బిఆర్ఎస్ నాయకులు పిండి అరవింద్, బెదురు తిరుపతి, నిమ్మ రజనీకాంత్ రెడ్డి, సాయి ప్రేమ్, నాగరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సాలసార్ హనుమాన్ టెంపుల్ నుండి ఐ.డి.పి.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన శోభయాత్ర లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, నందనం దివాకర్, బక్క శంకర్ రెడ్డి, ఎమ్మెస్ వాసు, జె కె శేఖర్ యాదవ్, గరిగె శేఖర్, యువ నాయకులు రావుల పృథ్వి, సాయి నాథ్ నేత, సౌరబ్, భరత్ కుమార్, మురళి కృష్ణ, మంజునాథ్ తదితర బిజెపి నాయకులు హిందు వాహిని కార్యకర్తలు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఘనంగా హనుమాన్ జన్మోత్సవం



**అల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం):** ఆల్వాల్ పట్టణంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జన్మోత్స వాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, వేద స్వస్తి పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసా దాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

## పేదవారికి ఆర్థిక సహాయం అందజేసిన కొంగోటి రాజిరెడ్డి



**చేగుంట: ఏప్రిల్ 2 (నినాదం):** మాసాయిపేట మండలం చెట్లా తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి నర్సింలు కుమార్తె వివాహానికి కొంగోటి రాజి రెడ్డి ఆర్థిక సహాయం 10000=00రూ చేయడం జరిగింది. వివాహానికి హాజరై వధువువరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తేజలత విజయబాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాడవడలా హనుమాన్ జయంతి వేడుకలు

**ఆల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం):** టెంపుల్ అల్వాల్ లోని అతి పురాతనప్రసన్న ఆంజనేయ స్వామి దేవాయలం లో ఘన పారాయణం వేద స్వస్తి పూజ నిర్వహించిన దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వెంకట రమణ. హనుమాన్ జయంతి పురస్కరించుకుని దేవాలయంలో స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి ప్రసన్న ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణాలతో అన్న దాన కారిక్రమాన్ని నిర్వహించిన హనుమాన్ దేవాలయం ప్రధాన అర్చకులు వెంకట రమణ పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, తెలంగాణ

03 ఏప్రిల్ 2026


## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధికి సంకల్పం

### సర్పంచ్ మర్రి సంధ్య



**అశ్వాపురం,ఏప్రిల్ 2 (నినాదం):** మండల పరిధిలో గల మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభను గురువారం నిర్వహించారు. సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించగా, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి తదితర సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడికి ఈ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, విద్యా అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు, గ్రామస్థులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ మర్రి సంధ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంధ్య, ఉప సర్పంచ్ చల్లమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ వర్కర్లు, వీఆర్వోలు, గ్రామ వాలంటీర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘ సభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది.

## అటవీ హక్కుల ప్రాంతాలను పరిశీలించిన డీఎఫ్ఓ కృష్ణ గౌడ్



**అశ్వాపురం,ఏప్రిల్ 2 (నినాదం):** అశ్వాపురం రేంజ్ పరిధిలోని కృష్ణసాగర్ బీట్‌లో అటవీ ప్రాంతాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ( డి ఎఫ్ ఓ ) కృష్ణ గౌడ్ గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు మనుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ ( ఎఫ్ డి ఓ ) సయ్యద్ మక్సుద్, అశ్వాపురం ఇన్‌చార్జి రేంజర్ ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు అటవీ హక్కుల గుర్తింపు ప్రాంతాలు (రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ – ఆర్ ఓ ఎఫ్ ఆర్), అటవీ సరిహద్దు నియంత్రణ రేఖలు (లైన్ ఆఫ్ కంట్రోల్ ), అలాగే అటవీ నియంత్రణ తనిఖీ కేంద్రాలు ఎఫ్‌సీసీ పాయింట్లు ను పరిశీలించారు. అటవీ భూముల పరిరక్షణ, గిరిజనులకు ఇచ్చే అటవీ హక్కుల అమలు, సరిహద్దుల స్పష్టత వంటి అంశాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని, అటవీ హక్కుల అమలులో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో స్థానిక అటవీ సిబ్బంది పాల్గొని తమ పరిధిలో జరుగుతున్న పనులపై వివరాలను అందజేశారు.


## మన సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే మహత్తర వేదికలు శోభాయాత్రలు

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై గల సాలాసర్ నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవ, శక్తి, నిబద్ధతకు ప్రతీక అయిన హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని యువత సమాజ నిర్మాణంలో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. ఇటువంటి శోభాయాత్రలు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే మహత్తర వేదికలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**అల్వాల్, ఏప్రిల్ 2 (నినాదం):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయసాధనకు కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ ఐజి దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ బహుజనుల ఆత్మ గౌరవం కోసం. బహుజన పోరాటయోధుడు. జీవితాంతం పోరాడిన మహాను యోధుడు సర్వాయి అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఈ కార్యక్రమంలో సాయిరాం గౌడ్, అల్వాల్ గౌడ సంఘం అధ్యక్షుడు సత్తయ్య గౌడ్, అంజయ్య గౌడ్, వేణుగోపాల్ గౌడ్ ,శరత్ కుమార్ గౌడ్, ఓం ప్రకాష్, శివ, శేఖర్ ,కృష్ణ, బాబు గౌడ్, అంజయ్య, మల్లికార్జున గౌడ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, తోట లక్ష్మీకాంతరెడ్డి, రాజసింహారెడ్డి, సూర్య కిరణ్, దేవేందర్, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, సి ఎల్ యాదగిరి, సంతోష్ రెడ్డి, నిర్మల ,శారద, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధికి కొత్త దిశ

### గ్రామసభలో ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ

### ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరడం మా లక్ష్యం

### కలెక్టర్ అంకిత్





**అశ్వాపురం,ఏప్రిల్ 2 (నినాదం):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. గ్రామసభలో మాట్లాడుతూ కలెక్టర్ అంకిత్, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా పింఛన్లు, రేషన్, ఆరోగ్య సేవలు, విద్యా సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు వంటి ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఎంపీడీవో ముత్యాలరావు, తహసిల్దార్ మణిధర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వ్యవసాయ, ఆరోగ్య, విద్య, పశుసంవర్ధక, గ్రామాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ఈ గ్రామసభ గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్





- ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
- కలెక్టర్ అంకిత్

**అశ్వాపురం,ఏప్రిల్ 2 (నినాదం):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే అంశంపై ఆయన ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, డాక్టర్లు మరియు నర్సింగ్ సిబ్బంది సమయానికి స్పందిస్తూ అవసరమైన చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రికార్డులను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోగుల నమోదు వివరాలు, మందుల స్టాక్ రిజిస్టర్లు, చికిత్స వివరాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, సేవల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజలకు నమ్మకమైన ఆశ్రయంగా నిలవాలని, అందులో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. వైద్య సిబ్బంది సేవాభావంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణ, రోగుల సౌకర్యాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేస్తూ, భవిష్యత్తులో సేవల నాణ్యతను ఇంకా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ పాల్గొని, ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మొత్తానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీతో ఆసుపత్రి సిబ్బందిలో మరింత బాధ్యతాభావం పెరిగి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే దిశగా ఇది సానుకూల పరిణామంగా నిలిచింది.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

- బహుజన ఐక్యతతోనే సామాజిక న్యాయం సాధ్యం
- అనంతుల రమేష్ గౌడ్



**నల్లబెల్లి, ఏప్రిల్ 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డా. సత్య శారద, చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్లు, గౌడ సంఘాల ప్రతినిధులు కలిసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పీడితులు, బహుజనులు ఏకమైతేనే నిజమైన రాజ్యాధికారంసాధ్యమవుతుందని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తన పోరాటంతో నిరూపించారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, దళితులు, బహుజనులు, మైనార్టీలతో కలిసి ప్రజాస్వామ్య భావజాలంతో కూడిన రాజ్య నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా ఆయనను కొనియాడారు. సామాజిక అసమానతలు, ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాన హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, కల్లెపు ప్రణీత్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు డా. చిర్ర రాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, గట్టు రమేష్ గౌడ్, బండారి జనార్దన్ గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గైని సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు పాపన్న గౌడ్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు. కార్యక్రమం గంభీర వాతావరణంలో ముగిసింది.

## అంశాలు ఎక్కువ....సమయం తక్కువ..!

### అనాసాగారాం,

### నేలకొండపల్లిలో నిరసనలు..!



**పాలేరు ఏప్రిల్ 02( నినాదం)**
గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి ప్రణాళిక, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లటం వాటిపై ప్రజలను అవగాహన కల్పించటం కోసం ప్రభుత్వం గురువారం నిర్వహించిన గ్రామ సభలలో సమయం తక్కువ ఉండటంతో చాలా మంది నిరాశ చెందారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కీలకమైన గ్రామ సభలను నిర్వహించారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన గ్రామ సభలలో దాదాపు 30 అంశాల పై సభ నిర్వహణ ఉంది. కానీ గంటన్నర లోపే ముగించాల్సి ఉంది. ఉదయం 10. గంటల నుంచి 11.30 వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర గీతం ఐదు నిమిషాలు, సీఎం సందేశం 10, ప్రభుత్వ **శాఖల విజయాలు** 15 నిమిషాలలో గ్రామ సభ ను ముగించాల్సి ఉండటంతో హడావుడి గా ముగించారు. దీంతో ప్రజలు సమయం ఇవ్వలేదని నిలదీశారు. అనాసాగారం గ్రామ పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం అధికారుల ను నిలదీశారు. నిరసన కార్యక్రమం చేపట్టారు. నేలకొండపల్లి సభలో వివిధ సమస్యల పై వివిధ పార్టీల మధ్య వివాదం చోటు చేసుకుంది. అరుపులు, కేకల మధ్య సభ ను ముగించారు. మండలం లో అన్ని,పంచాయతీలలో గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్, ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, ఏవో యం.రాధ, సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు ఏటుకూరి రామారావు..కాసాని నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు. కె.వీ.రెడ్డి, కడియాల శరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు మజ్జిగ పంపిణీ




**ధర్మారం ఏప్రిల్ 2 (నినాదం):** హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధారణ స్వాములు వాళ్ళ మొక్కు తీర్చుకొనుటకు కాలి నడకన వివిధ దూర ప్రాంతాల నుండి స్వామి వారి సన్నిధికి వెళుతున్న సందర్భంలో వేసవి కాలం దృశ్యా తగు జాగ్రత్తలు పాటిస్తూ క్షేమంగా వెళ్ళి రావాలని తెలుపుతూ పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో సుమారు 200మంది పాదయాత్ర స్వాములకు మజ్జిగ మరియు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ రావు , ధర్మారం మండల ఉప అధ్యక్షులు గాజుల తిరుపతి,వెల్గటూర్ ఉప అధ్యక్షులు బైకని నాగరాజు, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్ మరియు అరుకుటి రాజ్ కుమార్,గణేష్, పీపుల్స్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 (నినాదం):** హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట హనుమాన్ టెంపుల్ వద్దనుండి నిర్వహించిన శోభాయాత్రలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులతో కలిసి పాదయాత్రలో పాల్గొని ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ హనుమంతుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ౹ాగాజులరామారం లో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై ఆ ఆంజనేయస్వామి పూజలో పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### పటాన్చెరులో శోభాయమానంగా

## హనుమాన్ జయంతి

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 02 (నినాదం):** పటాన్చెరు పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు శోభాయమానంగా జరుగుతున్నాయి. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, మహాదేవుని ఆలయం, చైతన్య నగర్, నర్ర బస్తి, శాంతినగర్, జెపి కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద వీర హనుమాన్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

## ప్రసాదం పంపిణీ చేసిన గోపాల్ గౌడ్



**కాప్రా, ఏప్రిల్ 2 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ శ్రీ హనుమాన్ విజయ ఉత్సవం పురస్కరించుకొని హెచ్ఎంటి నగర్ హనుమంతుని గుడి వద్ద కేసరి హల్వా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం పంపిణీ చేసిన బిజెపి పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ , పోతగాని విజయలక్ష్మి, వి.మంజుల వాణి, పార్వతి జీ , బాలు, నవీన్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 3 ఏప్రిల్ 2026

# జీవో 60 వెంటనే రద్దు చేయాలి

### -ఎంవీఐ వాసుదేవరావుకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉషన్న వినతి



**వనపర్తి (నినాదం) :** జిల్లా పెబ్బేరు పట్టణంలో జీవో 60ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉషన్న, ఎంవీఐ వాసుదేవ రావుకు వినతిపత్రం సమర్పించారు. వాహన యజమానులు ఇప్పటికే పెరుగుతున్న ట్యాక్సులు, టోల్ ఫీజులు, డీజిల్ ధరలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జీవో 60 అమలు మరింత భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి వాహన యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వాహన యజమానులు, కార్మిక సంఘ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలాల్లో

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**అమరచింత, ఏప్రిల్ 2, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు అమరచింత ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రాలలో గురువారం అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత ఆత్మకూర్ ప్రత్యేక అధికారులు సీఎం రేవంత్ రెడ్డి పంపించిన సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. వైస్ చైర్ పర్సన్ రాధా వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వినిపించారు. మహిళా శక్తి మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ సన్న బియ్యం గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సారధ్యంలో ఉమ్మడి మండలాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వమే కాక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్లు నదీమ్ శశిధర్ ఎస్సైలు స్వాతి జయన్న ప్రత్యేక అధికారులు ఉమ్మడి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు శాంతి ముద్దంటూ 4న ప్రజా సంఘాల శాంతి ర్యాలీ



**మిర్యాలగూడ ఏప్రిల్ 2 (నినాదం ):** ఇజ్రాయిల్ అమెరికా కలసి ఇరాన్ పై జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపే శాంతి చర్చలు కొనసాగించాలని డిమాండ్తో ఈ నెల నాలుగున మిర్యాలగూడ పట్టణంలో అన్ని రాజకీయ కుల ప్రజా సామాజికవేత్తలు అందరూ కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బీసం రామయ్య డాక్టర్ జాడి రాజు కస్తూరి ప్రభాకర్ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య లు తెలిపారు. గురువారం స్థానిక మిర్యాలగూడలోని అమరవీరుల స్తూపం వద్ద వివిధ ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు సామాజికవేత్తలతో కలిసి కరపత్రాన్నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ యుద్ధం ద్వారా ఆ మూడు దేశాలే కాకుండా యావత్ ప్రపంచం మొత్తం అనేక సమస్యలతో అల్లాడుతుందని ఇలాగే యుద్ధం కొనసాగితే బడుగు బలహీన వర్గాల దేశాలు ప్రజలు అనేక సమస్యల వలలో చిక్కుకోవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 4న మిర్యాలగూడలో జరిగే శాంతి లారీలో ప్రజాస్వామ్యవాదులు విద్యావంతులు మేధావులు అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సామాజిక నాయకురాలు ఉదయ కిరణ్మయి దశరథ నాయక్, రవి నాయక్ ధర్మ సమాజ పార్టీ ఎల్లయ్య జన విజ్ఞానం యొక్క రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్,రావు, హరికృష్ణ, బిఆర్ఎస్ నాయకులు సోయబ్ నాగేశ్వరరావు, మురళి యాదవ్, ముస్లిం మైనార్టీ సంఘాలు వివిధ ప్రజాసంఘాలు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలి

### -మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్

### -సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్



**మునుగోడు, ఏప్రిల్ 2 (నినాదం):** బహుజనుల ఆత్మ గౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోదుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహాగౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో, నాయకులు పాలకూరి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, సురిగి చలపతి గౌడ్, గురిజ రామచంద్రం, ఐతగోని లాల్ బహుదూర్, గుంటోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాస్ గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, సురిగి నరసింహ గౌడ్, పంతంగి స్వామి గౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, బొడ్డు చంద్రమౌళి గౌడ్, అనంత శ్రీనివాస్ గౌడ్, సోమగాని రమేష్ గౌడ్, నేలపట్ల వెంకన్న గోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ అనంతగిరి రహదారి విస్తరణకు రంగం సిద్ధం!

### -6.6 కి.మీ. రోడ్డుకు రూ.30 కోట్లు మంజూరు

### -అనంతగిరి గ్రామంలో అదనంగా రూ.2 కోట్లతో పనులు

### టెండర్లకు సిద్ధమైన ఆర్ & బీ అధికారులు

### -ఆక్రమణల తొలగింపు, వంతెనల నిర్మాణం కూడా...



**కోదాడ,ఏప్రిల్ 2(నినాదం):** కోదాడ పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే అనంతగిరి రోడ్డు ను విస్తరించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. నాగార్జున లాడ్జి నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 6.6 కి.మీ. మేర రోడ్డు విస్తరణకు రూ.30 కోట్లు కేటాయించగా, అనంతగిరి గ్రామంలో మరో రూ.2 కోట్లతో అదనపు పనులు చేపట్టనున్నారు. పనుల కోసం ఆర్ & బీ అధికారులు డీపీఆర్ సిద్ధం చేసి, టెండర్లు పిలిచేందుకు రెడీ అయ్యారు.నాగార్జున లాడ్జి నుంచి శ్మశానవాటిక వరకు 500 మీటర్ల రోడ్డును 12 మీటర్లకు విస్తరించనున్నారు. ఇందులో 10 మీటర్ల సీసీ రోడ్డు, ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపడతారు. ఆక్రమణలు తొలగించి, అవసరమైతే భూమి సేకరించి పరిహారం చెల్లిస్తామని అధికారులు తెలిపారు.శ్మశానం నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఉన్న 7 మీటర్ల బీటీ రోడ్డును 10 మీటర్లకు విస్తరించనున్నారు. లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించడంతో పాటు, నాలుగు చోట్ల కల్వర్టులను పునర్నిర్మిస్తారు.

**గ్రామంలో అదనపు పనులు..**

అనంతగిరి గ్రామంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి గ్రామంలో 300 మీటర్ల వరకు బీటీ రోడ్డు, అక్కడి నుంచి చివరి వరకు 700 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మించనున్నారు. ప్రస్తుతం 7 మీటర్ల ఉన్న రోడ్డును 9 మీటర్లకు విస్తరించనున్నారు.ఈ పనులు పూర్తయితే కోదాడఅనంతగిరి రహదారి రవాణాకు మరింత సౌకర్యవంతంగా మారనుంది.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండా

### -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### -ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి









**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం) :** బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండా అని ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏదుల మండల కేంద్రంలోని గ్రామ పంచా యతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమమని, ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుం టుంద న్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. దాంతో పాటుగా రైతులకు రూ. 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం అందించిం దన్నారు. ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు గాను మొత్తం రూ. 2.77 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే కొత్తగా పెన్షన్లను కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. త్వరలోనే ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు కూడా అడుగులు ముందుకు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళా శాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఆకలి తీర్చేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఏదుల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఏదుల మండలంలో రైతుల విజ్ఞప్తి మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనంలో పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదుల కొత్త మండలం కోసం ప్రభుత్వ భవనాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అయినప్పటికీ మండల తహసిల్దార్ కార్యాలయం తొందరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రూ.32 లక్షలు తన సొంత నిధులతో భవనాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ఇక మండల ప్రజలందరికీ కొత్త తహసీల్దార్ భవనం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు ముబీనా, మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ పరశురామ్, ఇతర అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కంచిరావుపల్లిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



**పెబ్బేరు ఏప్రిల్ 02 (నినాదం):** వనపర్తి,జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించడంతో పాటు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం గ్రామంలో అమలు చేసిన వివిధ ప్రభుత్వ పథకాల వివరాలను అధికారులు ప్రజలకు వివరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరి ధాన్యం కొనుగోలు చెల్లింపులు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, చేయూత పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను పేరుపేరునా చదివి వినిపించారు. అదే విధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో కల్పించిన పనిదినాలు, చెల్లించిన వేతనాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై కూడా సమగ్రంగా వివరించారు. గ్రామంలో ఉన్న సమస్యలు, పరిష్కార మార్గాలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, కొత్త పెన్షన్లు ఇవ్వాలని దరఖాస్తులు సమర్పించారు. గ్రామ సభలను తరచూ నిర్వహించాలని కూడా కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులతో గ్రామాల్లో అభివృద్ధి వేగంగా సాగుతోందని, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో సీతారాం, ఎంపీడీఓ రోజా, సర్పంచ్ జి.అరుణమ్మ, గ్రామ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో

# రైతులు ధాన్యం విక్రయించుకొని లబ్ధి పొందాలి





**ఆర్మూర్, ఏప్రిల్ 2 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ కృషి చేస్తుందని కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ బుచ్చన్న, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలాల శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారులు అన్నారు. గురువారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారులు, సొసైటీ కార్యదర్శి కాశిరాం పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కజొన్న పండించిన రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించుకొని నష్టపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, గిట్టుబాటు ధర సైతం కల్పించి, కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటకు సకాలంలో డబ్బులు చెల్లిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం



**పెబ్బేరు ఏప్రిల్ 02 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం నుంచే విద్యార్థులు సమయానికి హాజరయ్యారు. కేంద్రాల గేట్ల వద్ద విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అనంతరం మాత్రమే పరీక్ష హాలులకు అనుమతించారు. పరీక్ష నిబంధనల ప్రకారం విద్యార్థులు ఎలాంటి అనుమతి లేని వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హాల్ టికెట్లు పరిశీలిం చడం, విద్యార్థుల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు లేవని నిర్ధారించుకోవడం వంటి చర్యలు చేపట్టారు. అలాగే పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసుల సహకారంతో పరీక్ష కేంద్రాల పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. విద్యార్థులు ప్రశాంతంగా, నిబద్ధతతో పరీక్షలు రాయాలని ఉపాధ్యాయులు సూచించారు. మొత్తంగా, పెబ్బేరు పట్టణంలో పదవ తరగతి పరీక్షలు క్రమబద్ధంగా కొనసాగుతున్నాయి.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు



**ఆర్మూర్, ఏప్రిల్ 2(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామం లో, ఏరుగట్ల మండలంలోని పలు గ్రామాలలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, సంఘ సభ్యులు గురువారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం, జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు తాళ్లరాంపూర్ మాజీ సర్పంచ్ కె.రామా గౌడ్, మోర్తాడ్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్, భూమా గౌడ్, చక్రధర్ గౌడ్, లింబ గౌడ్, రమేష్ గౌడ్, పద్మా గౌడ్, పలువురు గీత కార్మిక సంఘ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు

# పగిళ్ల చంద్రమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, ఏప్రిల్ 2(నినాదం)** కొండమల్లెపల్లి పట్టణంలోనీ పగిళ్ల శోభన్ తల్లి పగిళ్ల చంద్రమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో చంద్రమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,సట్టు నర్సింహ, రవికుమార్,రామచంద్రం,యాదయ్య భూతరాజు, సైదులు,హరి నాయక్, జైపాల్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలుకే ప్రభుత్వ ప్రాధాన్యత





**వలిగొండ, ఏప్రిల్ 02 (నినాదం):** పేదలకు అందవలసిన సంక్షేమ పథకాలు అమలు చేయడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వలిగొండలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆసరా ఫెన్షన్ లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భీమా పథకాలు, సన్న బియ్యం ఇలాంటి పథకాలు ప్రజలకు వివరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో పేద ప్రజలను విస్మరించిశీదని, ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని అన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమం అందడానికి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ దశరథ, ఎస్సై యుగంధర్, పంచాయతి రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ ఏఈ నర్సింహా, ఏపిఓ పరుశురాములు వివిధ శాఖల అధికారులు, పంచాయతి కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**చింతపల్లి , ఏప్రిల్ 2 (నినాదం):** మండలంలోని వీటి నగర్, మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు.ఈ శోభాయాత్రలో యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఊరంతా మార్మోగించారు. సంప్రదాయ వాద్యాలతో పాటు భక్తి గీతాల మధ్య యువత నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా టపాకాయలు కాల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. భక్తులు హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కోరికలు నెరవేర్చాలని ప్రార్థించారు.మొత్తంగా హనుమాన్ జయంతి వేడుకలు మండలంలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాఫల్యంగా సాగాయి. సిఐ రాజు ఆధ్వర్యంలో ఎస్సై ముత్యాల రామ్మూర్తి బందోబస్తు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చనమోని రాములు భజరంగ్దళ్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, మాజీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, బొడ్డు మహేష్ గౌడ్, కుక్కడపు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరుసుమనీయం

### -బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 02 (నినాదం ):-** బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అతెల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన 316వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటితరం ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు చాకల శ్రీను, మధుకర్, గణేష్, అశోక్, జయసింహ, నాగరాజు, జంగయ్య తదితరులు పాల్గొని పాపన్న గౌడ్కు నివాళులర్పించారు.

శుక్రవారం , తెలంగాణ
3 ఏప్రిల్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# వేలుచూపిన కుమార్.. కొండపాకిన రమేష్

## ఇద్దరి డైరెక్షన్‌లో రేషన్ బియ్యం స్మగ్లింగ్

### కమాన్‌పూర్‌లో పట్టుబడ్డ వాహనం



**మంథని రూరల్,ఏప్రిల్ 2 (నినాదం):** ప్రభుత్వం పేదలకోసం పంపిణీచేసే రేషన్ బియ్యాన్ని మంథని జోన్‌లోని ఓ ఇద్దరు దారిమళ్లిస్తున్నారు.మంథనికి చెందిన రమేష్,బేగంపేటకు చెందిన కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ప్రతినెలా స్మగ్లింగ్ కు పాల్పడుతూ పెద్దపల్లిలోని ఓ రైస్ మిల్లుకు తరలిస్తున్నారు.కమాన్ పూర్ మండలంలో శుక్రవారం పట్టుబడ్డ ఓ వాహనమే ఇందుకు తార్కాణంగా నిలిచింది.

**వివరాలివి....**

మంథని ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు గురవుతోందనే సమాచారం మేరకు సివిల్ సప్లై స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కమాన్ పూర్ మండలం,జూలపల్లిలోని శ్రీరామ్ నగర్ లో శుక్రవారం తెల్లవారు జామున బొలేరో పికప్ వాహనాన్ని పట్టుకున్నారు.అందులో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు వారు తెలిపారు. కాగా ఏళ్లతరబడి పేరుకుపోయిన చెదలునుండి సివిల్ సప్లై ని ప్రభుత్వం విడిపించే పనిలోపడగా,ఇంకా అదే అక్రమాలకు పాల్పడుతున్న ఇలాంటివారిపై పీడీ యాక్టు వంటి చర్యలు అమలుచేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# దుర్వాసనలో మగ్గుతున్న 8వ వార్డు ప్రజలు

### 8వ వార్డు ప్రజా పాలన సభలో ప్రజా సమస్యలపై గళమెత్తిన బీజేపీ నాయకుడు కంపాటి భగత్ రెడ్డి



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 2 (నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ప్రజలు దుర్వాసనతో మగ్గుతున్నారని బిజెపి నాయకులు కంపాటి భరత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డు భరత్ నగర్‌లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, 8వ వార్డులోని గాజులపేటలో డ్రైనేజీ లేక ప్రజలు దుర్వాసనలో జీవించాల్సిన పరిసితి రావడం దారుణమని అన్నారు.చిన్నపాటి వర్షం పడితే చాలు అయిజలో కాలనీలు వరిమడిలా మారిపోతున్నాయి.సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, అంగన్వాడి భవనాల లేమి వల్ల చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు.ఇల్లు లేని పేదలకు గృహాలు, ప్రాథమిక పాఠశాల కాం పౌండ్ వాల్ నిర్మించాలన్నారు. అలాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని కేవలం మాటలకి పరిమితం చేసి వాటన్నిటిని పక్కన పెట్టారని వాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రశ్నించడం మన హక్కు, మన సమస్యలను ప్రభుత్వంతో పరిష్కరించుకోవడం మన బాధ్యత ప్రజల గొంతు బలంగా వినిపించినప్పుడే మార్పు వస్తుంది అన్నారు.అయిజ ప్రజల సమస్య లను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ తరపున ప్రజల కోసం భారీ స్థాయిలో, మున్సిపాలిటీ ఎదురుగా ధర్నాలు చేపడతాం" అని కంపాటి భగత్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారి పెద్దిరెడ్డి, లక్ష్మమ్మ, అలివేలమ్మ, ఖుషి తదితర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మారువేషంలో పేకాట స్థావరం పై దాడి

### జూదరులు అరెస్టు, పరారీలో 13 మంది పేకాటరాయుళ్లు





మంచిర్యాల, (నినాదం): మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం దుగ్నేపల్లి శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ ఐ శ్యామ్ పటేల్ లు మారువేషంలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు దాడ జంపయ్య, మేకల రాంచందర్, గజ్జెల రజనీకాంత్, దెబ్బ హరీష్, లను అరెస్టు చేశామని మిగతా 13 మంది పంట చేనులగుండా పారిపోయినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. పట్టుబడిన నలుగురు వ్యక్తుల నుండి నగదు రూ. 36,000/-, ఐదు మొబైల్ ఫోన్స్, 3 బైకులు మరియు (52) పేక ముక్కలు స్వాధీన పర్చుకొని వారి పై వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగినదనీ ఆయన తెలిపారు.పారిపోయిన మిగతావారిని త్వరలోనే పట్టుకొని కేసు నమోదు చేస్తామని సీఐ బన్సీలాల్ ఆయన తెలిపారు.

# మున్సిపల్ వార్డుల్లో ప్రజా పాలన సభలు

### అధికసంఖ్యలో పాల్గొన్న వార్డు ప్రజలు





చెన్నూర్ ఏప్రిల్ 02 (నినాదం) చెన్నూర్ మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని 18 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తూ ప్రజల యొక్క సమస్యల పై దరఖాస్తులు స్వీకరిస్తూ త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డులలో చాలామంది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం వార్డు సభలలో దరఖాస్తులు పెట్టుకున్నారు వాటిని పరిశీలించి అతి తొందరలోనే వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు....

# రాంపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన



**చెన్నూర్ ఏప్రిల్ 02 (నినాదం)** కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాంపూర్ సర్పంచ్ రమేష్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటుఈ సందర్భంగా ప్రజా పాలనలో బాగంగ ఆర్ గ్యారంటీల వల్లన లబ్ది పొందుతున్న లబ్దిదారుల లిస్ట్ ను గ్రామ ప్రజలకు చదివి వినిపించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఎవరికైతే అందుతలేవో వారి అందరి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు అంతే కాకుండ ఇంక ఏమైన సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైన ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ తో పాటు ఉప సర్పంచ్ ఆడప సంతోష్, ఏపీవో వెంకటేశ్వర్లు కార్యదర్శి శిల్ప వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఇంటింటికి సిపిఐ పోరాటాలపాటికి చేయూతనివ్వండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల ఏప్రిల్ 02 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ పోరాటానికి చేయూతని ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఇంటిం టికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా మాస్ క్యాంపెనింగ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కే రామ స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగ య్య హాజరై ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగింది చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యాపార సంస్థలు స్థానిక ప్రజలను కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్రను చాటి చెబుతూ విరాళాల సేకరణ చేపట్టినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధ హస్తాల నుండి విముక్తి చేసి సమసమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ వార్త కమ్యూనిస్టు పార్టీ అని కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన పేదరా ప్రజాసంఘాలు నిర్మించి మిట్టిచాకి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి అనేక రకాల పోరాటాలు చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం




సంపాదించుకుంది అని తెలియజేశారు నిరంకుశ నిజామును గజ్జగించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది ప్రాణ త్యాలతో 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని ఆ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు పేద ప్రజలకు కార్మికుల కోసం కర్షకులకు రైతుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకువచ్చింది అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక లేబర్ కోడ్లను విద్యా ప్రవేటికరణ ఉద్యోగ అవకా శాలు కల్పించకపోవడం ఉపాధి చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం గత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరచడం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడుదారులకు దోచిపెడుతున్నారని ప్రైవేట్ రంగాన్ని ప్రోత్స హిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నారని ఈ సమస్యల పైన కూడా సిపిఐ పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో చేవెళ్లలోని 75వ సర్వే నెంబర్లు గత మూడు సంవత్సరాలుగా ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇండ్ల పట్టాల కోసం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగామి శక్తులు కోరుకుంటున్నాయని ఈ నిమిత్తంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారని కావున పార్టీ శ్రేయోభిలాషులు వ్యాపారులు కార్మికులు ఉద్యోగస్తులు రైతులు అన్ని వర్గాల ప్రజలు వంతుగా భారత కమ్యూనిస్టు పార్టీకి విరాళాలు అందించి పోరాటాలపాటికి చేయూతని ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజ యులు ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ కార్యదర్శి నక్క జంగయ్య ఆనంద్ నర్సింలు బాబురావు పెంటయ్య యాదయ్య లలిత వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అమరచింత నియోజకవర్గ సాధన కోసం

# అఖిలపక్ష సమావేశం

### హాజరుకానున్న దేశాయి ప్రకాష్ రెడ్డి

**అమరచింత, (నినాదం):** నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా అమరచింత నియోజకవర్గ సాధన కోసం నేడు అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలలో అఖిలపక్ష పార్టీల నాయకులు సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి అమరచింత వాసి రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు హాజరవుతున్నట్లు అఖిలపక్ష పార్టీల నాయకులు తెలిపారు. డీలిమిటేషన్ బిల్లు ఈ నెలలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరిం చుకుంది. గతంలో కొందరు రాజకీయ నాయకుల స్వార్థం వల్ల అమరచింత నియోజకవర్గాన్ని కోల్పోయింది. పునర్విభజనలో భాగంగా అమరచింతకు పూర్వ వైభవం కోసం ఈ సమావేశంలో దేశాయి ప్రకాష్ రెడ్డి తన సలహాలు సూచనలను ఇవ్వనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, న్యాయవాదులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 2 (నినాదం):** భూభారతి, ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని, వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని, మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు. ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సెన్సస్ కార్యకలా పాలు, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు. పాత ఫైల్స్‌ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాద న్నారు.పాత ఫర్నిచర్‌ను తొలగించి కార్యాల యాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణతోపాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దారు శివకుమార్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు

**మహదేవపూర్ ఏప్రిల్ 2, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న99రోజుల ప్రణాళికలు భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోనిఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రతిజ్ఞను వినిపించి సర్పంచుల ఆహ్వానంతో రాష్ట్రీయ గీతంఆలపించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించిఅవగాహన కల్పించి నూతనంగా అమలు చేయి కొత్త పథకాల గురించి చర్చించారు. ఈసందర్భంగా మహాదేవపూర్ గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మిమాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు సవ్యంగా జరగాలని సూచించారు. మండలకేంద్రంలోని గ్రామసభలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు పాల్గొనగా ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు హసీనాబాను, నీలరాణి, సరిత, మోహన్ రెడ్డి,ప్రభాకర్, చంద్రశేఖర్, సమ్మిరెడ్డి, గురు సింగబాపు తో పాటు ఆయా గ్రామాలసర్పంచులు, ఉప సర్పంచ్ లు, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులుపాల్గొన్నారు.

# ఘనంగా నాయుడు చెన్నారావు 3వ వర్ధంతి



**దమ్మపేట, ఏప్రిల్ 2(నినాదం):** దమ్మపేట మండల మాజీ సొసైటీ ఉపాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, దివంగత నాయుడు చెన్నారావు మూడవ వర్ధంతిని వారి నివాసంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, నాయుడు వీరాస్వామి, నాయుడు సుబ్బారావు, బంధం శ్రీనివాసరావు, పానుగంటి చిట్టిబాబు, చిర్ర ధర్మారావు, సజ్జ అనంత్, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, ఆటో మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

# సిలువపై ప్రేమ గెలిచిన రోజు... నేడు గుడ్ ఫ్రైడే

### ప్రేమ శాంతికి నిదర్శనం క్రీస్తు బోధనలు

**మంథని, ఏప్రిల్ 2( నినాదం)** మానవాళి చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన, త్యాగపూరితమైన ఘట్టం గుడ్ ఫ్రైడే. ఇది కేవలం ఒక మరణం గురించిన కథ మాత్రమే కాదు, నిస్వార్థమైన ప్రేమకు, క్షమాగుణానికి నిదర్శనం. రెండు వేల ఏళ్ల క్రితం, యెరూషలేము వీధులు గందరగోళంతో నిండిపోయాయి. ఏ పాపమూ ఎరుగని యేసుక్రీస్తుపై నేరాలు మోపి, ఆయనకు సిలువ మరణాన్ని ఖరారు చేశారు.సిలువ మార్గం యేసు తన భుజాలపై బరువైన సిలువను మోస్తూ గొల్గొత్తా కొండ వైపు నడిచారు. ఆయన తలపై ముళ్ల కిరీటం పెట్టారు. సైనికులు ఆయనను కొరడాతో కొడుతూ, అవమానిస్తూ ఉన్నా ఆయన నోరు విప్పలేదు. దారి పొడవునా ప్రజలు ఆయనను చూస్తూ కన్నీరు పెట్టారు. కలువరి కొండపై క్షమాపణ మధ్యాహ్నం 12 గంటల సమయంలో, ఆయనను సిలువపై ఉంచి చేతులకు, కాళ్లకు మేకులు కొట్టారు. ఆ భయంకరమైన నొప్పిలో కూడా యేసుక్రీస్తు తనను హింసిస్తున్న వారిని చూసి ద్వేషించలేదు. దేవుని ప్రార్థిస్తూ ఇలా అన్నారు.తండ్రీ, వీరు ఏమి చేయుచున్నారో వీరికి తెలియదు వీరిని క్షమించుము అపారమైన బాధలో ఉన్నప్పటికీ, తన పక్కనే సిలువ వేయబడిన ఒక దొంగ పశ్చాత్తాపం చెందగా, అతనికి పరలోక రాజ్యంలో చోటు ఉంటుందని వాగ్దానం చేశారు. ప్రకృతి స్పందన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో, అప్పటివరకు వెలుగుగా ఉన్న సూర్యుడు మరుగైపోయాడు. దేశమంతటా చీకటి కమ్మింది. యేసు బిగ్గరగా కేక వేసిసమస్తమును సంపూర్ణమైనది అని పలికి తన ప్రాణాన్ని వదిలారు. ఆ క్షణమే దేవాలయంలోని తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగిపోయింది, భూమి వణికింది.

**దీనిని 'గుడ్' ఫ్రైడే అని ఎందుకు అంటారు...**

శిక్ష అనుభవించడం బాధాకరమైన విషయమే అయినా, దీనిని 'గుడ్' (శుభ) ఫ్రైడే అని పిలవడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి:
ప్రేమ: దేవుడు లోకాన్ని ప్రేమించి, మనుషుల పాపాల కోసం తన కుమారుడిని బలిగా ఇచ్చాడని క్రైస్తవుల నమ్మకం.
విజయం: ఇది మరణంపై విజయానికి నాంది. పాపం, మరణం




యొక్క సంకెళ్లను తెంచడానికి జరిగిన త్యాగం ఇది.
నిరీక్షణ: శుక్రవారం మరణం సంభవించినా, ఆదివారం ఆయన తిరిగి లేస్తారనే (ఈస్టర్) గొప్ప నిరీక్షణకు ఇది పునాది.

**ముగింపు**

గుడ్ ఫ్రైడే మనకు నేర్పే పాఠం ఒక్కటే: త్యాగం, క్షమాపణ. ఒకరిని ప్రేమించడం అంటే వారి కోసం మన స్వార్థాన్ని వదులుకోవడం అని యేసుక్రీస్తు తన సిలువ మరణం ద్వారా నిరూపించారు.మౌనంగా ప్రార్థన చేసుకుంటూ, ఆ గొప్ప త్యాగాన్ని స్మరించుకోవడమే ఈ రోజుకు మనం ఇచ్చే నిజమైన గౌరవం. మంథని నియోజకవర్గం లోని 177 చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరగనున్నాయి. క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రార్థనలు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానం చేస్తూ ఉపవాస ప్రార్థనలు నిర్వహించనున్నారు.

**ప్రేమ శాంతికి నిర్వచనం క్రీస్తు బోధనలు**
**అంకరి కుమార్**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్**



క్రీస్తు బోధనలు ప్రేమ శాంతికి నిర్వచ నాలు. ప్రపంచ శాంతి కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిది. అవమానిం చిన, కొరడాతో కోడుతున్నా సత్యం వైపు ఆయన నిలబడ్డారు. ప్రపంచ శాంతి కోసం ఆయన తలపై ముళ్ళ కిరీటాన్ని ధరిం చారు. పాపులను రక్షించడానికి ఆయన చేసినటువంటి తన నెత్తురును చిందించారు. క్రీస్తు చూపిన దారిలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ప్రేమతో నడవాలి. గుడ్ ఫ్రైడే వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుగునున్నాయి. క్రైస్తవుల అభివృద్ధికి తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయం.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 03
ఏప్రిల్ 2026


## విద్యుత్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 (నినాదం):**
తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ నిర్మల్ కమిటీ ఆధ్వర్యంలో గత 10 రోజుల నుండి చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు పూర్తి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మారువేషంలో పేకాట స్థావరం పై దాడి జూదరుల అరెస్టు

### -కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించిన సీఐ బన్సీలాల్



మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం దుగ్నేపల్లి శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ ఐ శ్యామ్ పటేల్ లు మారువేషంలో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు దాడ జంపయ్య, మేకల రాంచందర్, గజ్జెల రజనీకాంత్, దెబ్బ హరీష్, లను అరెస్టు చేశామని మిగతా 13 మంది పంట చేనులగుండా పారిపోయినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. పట్టుబడిన నలుగురు వ్యక్తుల నుండి నగదు రూ. 36,000/-, ఐదు మొబైల్ ఫోన్స్, 3 బైకులు మరియు (52) పేక ముక్కలు స్వాధీన పర్చుకొని వారి పై వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగినదనీ ఆయన తెలిపారు. పారిపోయిన మిగతావారిని త్వరలోనే పట్టుకొని కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు.

### -సంక్షేమ పథకాల పై కౌన్సిలర్ అవగాహన



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 (నినాదం):**
నిర్మల్ జిల్లా కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని భక్తులు ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రి నగర్ మరియు సౌత్ శ్రీనగర్ కాలనీల్లోని హనుమాన్ ఆలయాల్లో రాష్ట్ర బిజెపి నాయకులు రావుల రాంనాథ్, స్థానిక కౌన్సిలర్ రమ్య ఈశ్వర్లు పాల్గొని స్వామివారికి భక్తితో పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా రావుల రాంనాథ్ మాట్లాడుతూ హిందూ పండుగలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని కొనియాడారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు భూమేష్, సుదర్శన్, కమిటీ నాయకులు కమల్ నయన్, శ్రీనివాస్ గౌడ్, ఉమాపతి గౌడ్, కొత్తూరు సాయినాథ్, గంగాధర్, అనంతస్వామి, శ్రీనివాస్, నర్సాగౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, నవీన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ఎస్‌సీ స్పాట్ వ్యాల్యూవేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్ జె డి సత్యనారాయణ:

### -మూల్యాంకనంలో ఖచ్చితత్వం పాటించాలని ఆదేశం

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 (నినాదం):** నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన (ూజ ూజుాశీ ఖుశ్రీబఖ్‌అశీఅ) కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్‌జేడీ) శ్రీ సత్యనారాయణ గురువారం నాడు సందర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) శ్రీ భోజన్నతో కలిసి ఆయన కేంద్రంలోని వసతులు మరియు మూల్యాంకన ప్రక్రియ జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మరియు గణితం వంటి ప్రధాన సబ్జెక్టుల సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. విద్యా మండలి నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై అక్కడ విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు మరియు సూపరింటెండెంట్ సిబ్బందితో ఆయన ముఖాముఖి చర్చించారు. ఈ తనిఖీలో భాగంగా ఆర్‌జేడీ సత్యనారాయణ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలోని అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. సమాధాన పత్రాల పంపిణీ విధానం, మూల్యాంకన హాళ్లలో ఉపాధ్యాయుల విధి నిర్వహణ, రికార్డుల నిర్వహణ మరియు కేంద్రం వద్ద కల్పించిన భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. కేంద్రం అత్యంత సమర్థవంతంగా పనిచేస్తోందని సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్‌జేడీ, పారదర్శకత మరియు క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. డీఈఓ శ్రీ భోజన్న మూల్యాంకన ప్రక్రియ ఎక్కడా ఆటంకం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా విద్యాశాఖ తరపున తీసుకున్న ప్రత్యేక చర్యలను మరియు ఉపాధ్యాయుల సహకారాన్ని ఆయనకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ మూల్యాంకన ప్రక్రియలో నిష్పక్షికత మరియు తప్పులు లేని విధానం అత్యంత ముఖ్యమని ఆర్‌జేడీ సత్యనారాయణ స్పష్టం చేశారు. ప్రతి మూల్యాంకన అధికారి మరియు ఉపాధ్యాయుడు అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. చిన్న పొరపాట్లు కూడా విద్యార్థుల ఫలితాల పై ప్రభావం చూపుతాయని, కాబట్టి ప్రతి అడుగులోనూ ఖచ్చితత్వం పాటించాలన్నారు.

## ఘనంగా 'ఈఎంటి డే' ఏడాదిలో 30 వేల మందికి ప్రాణదానం

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 (నినాదం ) :**
ఆపదలో ఉన్న వారికి అభయమిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి చేర్చి పునర్జన్మ ప్రసాదిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల (జూమీ) సేవలు మరువలేనివని నిర్మల్ జిల్లా 108 సిబ్బంది పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో 'ఈఎంటీ డే' వేడుకలను 108 అంబులెన్స్ సిబ్బంది ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈఎంటీలు, పైలట్లు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకే ఏడాదిలో 30,128 మందికి సేవలుగడిచిన ఏడాది కాలంలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 108 సేవలు అద్భుతమైన ఫలితాలను సాధించాయి. మొత్తం 30,128 అత్యవసర కేసులకు



సిబ్బంది సకాలంలో స్పందించి వైద్య సహాయం అందించారు. ఇందులో ప్రమాద బాధితులు, గర్భిణీలు, గుండెపోటు మరియు స్ట్రోక్ బారిన పడిన వారు వేలాది మంది ఉన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా 24 గంటల పాటు ఉచిత అత్యవసర సేవలు అందిస్తూ 108 వాహనాలు ప్రజల నమ్మకాన్ని చూరగొ న్నాయి.

**గోల్డెన్ అవర్‌లో ప్రాణ రక్షణే లక్ష్యం**
ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ లింగాచారి మాట్లాడుతూ, అత్యవసర సమయంలో మొదటి స్పందనకర్తలుగా ఈఎంటీలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. సంఘటనా స్థలంలోనే ప్రాథమిక చికిత్స అందించి, రోగి పరిస్థితిని స్థిరపరిచి సురక్షి తంగా ఆసుపత్రికి తరలించడం ద్వారా మరణాల రేటును తగ్గించగలుగుతున్నా మని తెలిపారు. సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 108 కి కాల్ చేయాలని సూచించారు.

**ప్రతి ప్రాణం మాకు అమూల్యమే: సాగర్ (జూమీ)**
సేవే మా లక్ష్యమని ఈఎంటీ సాగర్ పేర్కొన్నారు. కొన్ని నిమిషాల వ్యవధిలోనే సంఘటనా స్థలానికి చేరుకుని, 'గోల్డెన్ అవర్'లో అందించే చికిత్స ఎంతో మంది ప్రాణాలను కాపాడుతోందని, ప్రతి ప్రాణాన్ని కాపాడటం తమకు సంతృప్తిని స్తుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ఈఎంటీలు, పైలట్ల సేవలను జిల్లా ప్రజలు, అధికారులు అభినందించారు.

## పార్టీ మారిన కార్పొరేటర్‌లు.. హామీ నెరవేర్చిన రఘునాథ్

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (నినాదం):**
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్లో బోర్ వెల్ ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించారు. ఎన్నికల సమయంలో బిజెపి కార్పొరేటర్లను గెలిపిస్తే బోర్ వెల్ వేసి నీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 5వ డివిజన్ లో రాజేశ్వరి, 6 వ డివిజన్ లో వనపర్తి కేత బిజెపి అభ్యర్థులను ప్రజలు గెలిపించారు. దీంతో ఇచ్చిన హామీ ప్రకారం బోర్ వెల్ ప్రారంభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ లోకి జంప్ అయినా బీజేపీ కార్పొరేటర్లు...**
మంచిర్యాల్ కార్పొరేషన్ లో 5, 6 వ డివిజన్ ఇద్దరు కార్పొరేటర్ లు బిజెపికి షాక్ ఇచ్చారు. బీజేపీ పార్టీ కి చెందిన 05వ డివిజన్ కార్పొరేటర్ తోటపెల్లి రాజేశ్వరి మరియు 06వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**పార్టీ మారిన ఇచ్చిన మాట నెరవేర్చిన రఘునాథ్ ..**
బిజెపి కార్పొరేటర్ లు ఇద్దరూ బోర్ వెల్ వేయడానికి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ తో కలిసి



ప్రారంభించారు. 48 గంటల్లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయినప్పటికీ రఘునాథ్ ఇచ్చిన హామీ ప్రకారం రెండు బోర్ వెల్ ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించడంతో ప్రజల సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి కార్పొరేటర్ లు కాంగ్రెస్ లోకి మారిన నీటి సమస్యను పరిష్కరించడంతో రఘునాథ్ ను అభినందించారు. శంకుస్థాపనలో ఉన్న ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో లేకపోవడంతో చర్చనీయాంశమైంది.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**మంచిర్యాల, ఏప్రిల్ 2 (నినాదం):**
మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 4వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. డివిజన్ లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది , స్థానిక ప్రజలు




పాల్గొన్నారు

## మున్సిపల్ వార్డులో ప్రజా పాలన సభలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న వార్డు ప్రజలు

**చెన్నూర్ ఏప్రిల్ 02 (నినాదం)** చెన్నూర్ మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని 18 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తూ ప్రజల యొక్క సమస్యల పై దరఖాస్తులు స్వీకరిస్తూ త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డులలో చాలామంది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం వార్డు సభలలో దరఖాస్తులు పెట్టుకున్నారు వాటిని పరిశీలించి అతి తొందరలోనే వారి



సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## రాంపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన

**చెన్నూర్ ఏప్రిల్ 02 (నినాదం) :**
కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాంపూర్ సర్పంచ్ రమేష్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు ఈ సందర్భంగా ప్రజా పాలనలో బాగంగ ఆర్ గ్యారంటీల వల్లన లబ్ది పొందుతున్న లబ్దిదారుల లిస్ట్ ను గ్రామ ప్రజలకు చదివి వినిపించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ఎవరికైతే అందుతలేవో వారి అందరి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు అంతే కాకుండ ఇంక ఏమైన సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైన ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ తో పాటు ఉప సర్పంచ్ ఆడప సంతోష్, ఏపీవో



వెంకటేశ్వర్లు కార్యదర్శి శిల్ప వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు...

## పారాక్వాట్‌పై కఠిన నిషేధం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2(నినాదం):**
వ్యవసాయంలో వినియోగిస్తున్న అత్యంత ప్రమాదకర కలుపు నాశిని పారాక్వాట్ డైక్లోరైడ్ (ఘుతీుఖబఖ్ ఐఱఎష్ట్రశ్రీశీతీఱఎవ) ఔషధాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఔషధం మనుషుల ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి తీవ్రంగా హానికర మని గుర్తించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ఎవరూ ఈ మందును విక్రయించకూడదని, దుకాణాల్లో ఉన్న స్టాక్‌ను వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేశారు. రైతులు కూడా ఈ మందును వినియోగించరాదని సూచించారు. కౌటాల మండల పరిధిలోని అన్ని పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ అధికారి ప్రేమలత తనిఖీ చేసి, పారాక్వాట్ డైక్లోరైడ్ కలిగిన నిల్వలను గుర్తించి వాటి విక్రయాన్ని నిలిపివేయించారు. సంబంధిత స్టాక్‌ను సీజ్ చేసి భద్రపరిచారు. అధికారుల ప్రకారం ఈ ఔషధం అత్యంత విషపూరితమై ఉండి, అనుకోకుండా తాగితే ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు.



అలాగే చర్మం, కళ్లకు తీవ్రమైన నష్టం కలిగించడమే కాకుండా పర్యావరణానికీ హానికరమని వెల్లడించారు. ఈ నిషేధాన్ని ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో పురుగుమందుల చట్టం, 1968 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నినాదం కథనానికి స్పందన..

## పరిసరాలు పరిశుభ్రం



**మంచిర్యాల, ఏప్రిల్ 2 (నినాదం):** మంచిర్యాల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో హరిహర కాలనీలో వ్యర్థాలు, చెత్త కుప్పలతో నిండి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో నినాదం ఏప్రిల్ 2 న వ్యర్థాలు.. కుప్పలు తెప్పలు ప్రచురితమైన కథనానికి అధికారులు, 11వ వార్డు కార్పొరేటర్ హరికృష్ణ వెంటనే స్పందించారు. గురువారం పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హరికృష్ణ మాట్లాడుతూ చెత్తను ప్రజలు వాహనాల్లో మాత్రమే వేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు.


## హనుమాన్ ఆలయం ను దర్శించుకున్న శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 02 (నినాదం):**
హనుమాన్ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలకు శాంతి, సుభిక్షం కలగాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు నిధులు కేటాయిస్తూ జీవో విడుదల

### బాసర ఆలయానికి ఒక అందమైన కోట్ల మంజూరు: ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ ప్రతినిధి, భైంసా: ఏప్రిల్ 02 (నినాదం):**
ముధోల్ నియోజకవర్గ కేంద్రం లో ఇంటిగ్రెటెడ్ పాఠశాల కు 200 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జి. వో. విడుదల చేసినట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.. ఇంటిగ్రెటెడ్ పాఠశాల పూర్తయితే ఒకే చోట మూడు వేల మంది పేద విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా బాసర ఆలయ పునర్నిర్మాణం, మాస్టర్ ప్లాన్ కు 180 కోట్ల నిధులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే నన్నారు.. ఈ నెల 6 న బాసర కు ముఖ్య మంత్రి రావడం శుభ సూచకమని బాసర అమ్మవారి భక్తులు పెద్ద మొత్తం లో తరలి రావాలని కోరారు.

## ఘనంగా పాస్కా పండుగ

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 2 (నినాదం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ క్యాథలిక్ చర్చిలలో గురువారం సాయంత్రం పాస్కా పండుగను ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు కడరా భోజన విందులో ఏర్పరిచిన పాస్కాను గుర్తు చేసుకుంటూ ఆయా చర్చిలలో ఫాదర్లు రొట్టెలను పంచారు. క్రీస్తు ప్రభువు తన చివరి ఘడియల్లో శిష్యులకు చేసిన బోధనలను వారు గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ప్రేమించుకోవాలని, తగ్గించుకొని ప్రేమ త్యాగంతో జీవించాలనీ ఏసుప్రభువు తన శిష్యుల కాళ్లు కడిగి ముద్దు చేసిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆయా చర్చిలలో ఫాదర్లు 12 మంది సంఘ సభ్యుల కాళ్లు కడిగి ముద్దు చేశారు. అనంతరం చర్చలలో ప్రత్యేక ప్రార్థనలు అర్ధరాత్రి వరకు కొనసాగించారు. జిల్లాలోని కౌటాల మండలం విజయనగరం గ్రామంలో ఫాదర్ సీజో, కౌటాలలో ఫాదర్ టోమ్, సిర్పూర్ లో ఫాదర్ బైజు తదితరులు ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు సందేశం అందించారు.